సంక్షిప్త కథలు

జాతకం

సీరియస్‌గా జాతకచక్రాలని పరిశీలిస్తున్న శాస్త్రిగారు తలుపు శబ్దమవడంతో బయటకి చూసారు. బయట దిగాలుగా ఉన్న రాజు కనిపించాడు.

"రావోయ్ చాన్నాళ్ళకొచ్చావ్" అని సాదరంగా ఆహ్వానించారు.

లోపలికొచ్చిన రాజు కొద్దిసేపు మౌనంగా వుండిపోయాడు.

"ఏంటోయ్ అలా వున్నావు. మంచి నీళ్ళు తెస్తా నుండు" అంటూ లేచారు శాస్త్రిగారు.

"అబ్బే ఏం లేదు సార్, ఏదో ఆఫీస్ గొడవలు. కొంచెం సేపు మీ ఇంట్లో ప్రశాంతంగా గడుపుదామని వచ్చాను" అన్నాడు రాజు.

"దానికేంటోయ్, అలాగే కానీ, ఆ తర్వాత, ఆ మధ్యన నువ్వు రాయమన్న జాతకాలు రాసాను. ఇదిగో చూడోసారి" అంటూ రెండు పేపర్లు ఇచ్చారు.

వాటన్నిటినీ పరిశీలించిన రాజు "చాలా విశదీకరించి రాసారు సార్" అన్నాడు.

"చాలా బావున్నాయి. నేను చెప్పినట్లు చెయ్యమను ఇంకా బావుంటుంది" అన్నారు శాస్త్రిగారు.

"అలాగే సార్. చాలారోజుల నుండీ నా జాతకం కూడా ఇద్దామనుకుంటున్నాను. ఏదో ప్రాబ్లమ్స్ వ[illegible] ఇవ్వలేకపోయాను" అన్నాడు రాజు.

"భలేవాడివోయ్. నీ జాతకం అంటే అన్నీ పక్కన పెట్టి రాసే వాడిని, ఏం ఏమైనా ప్రాబ్లమ్స్ వస్తున్నా[illegible]రా?" అన్నారు శాస్త్రిగారు.

కొద్దిసేపాగి రాజు చెప్పసాగాడు.

"మీకు తెలియందేముంది? మాది పెద్ద కుటుంబం, చిన్నప్పట్నించీ కష్టాలుపడ్డాను. ఏదో నా చదువుకి తగ్గ ఉద్యోగం దొరికిందని సంతోషపడ్డాను. చేతనయినంతలో అందరికీ సాయపడుతున్నాను కానీ, ఎంత చేసినా ఆఫీసులో గుర్తింపు ఉండడం లేద[illegible]. మేనేజ్‌మెంట్ కూడా వారికి కావాల్సిన వారికి ప్రమోషన్లు ఇచ్చి అభివృద్ధిలోకి తీసుకొస్తున్నారు. దానితో ఎవరి [illegible]గ్గరగా నాకు విలువ [illegible]కుండా పోయింది" అని వాపోయాడు [illegible]జు.



దీర్ఘంగా ఓసారి నిట్టూర్చి "సరే, నీ జాతకం ఓసారి పట్రా చూస్తాను. వీలైతే ఇవాళ సాయంత్రం రా" అని చెప్పి లోపలికెళ్ళారు శాస్త్రిగారు.

"అలాగే[illegible]ండి" అంటూ బ[illegible]టికొచ్చాడు రాజు.

చిన్నపాటి టెన్షన్‌తో పరీక్ష[illegible]స్తున్న విద్యార్థిలా కూర్చున్నాడు రాజు, శాస్త్రిగారి ముందు. [illegible]రీక్షగా జాతకాన్ని చూస్తున్నారు శాస్త్రిగారు. ఒకసారి తలెత్తి రాజు వైపు చూసారు. చిరునవ్వుతో అ[illegible]ని కాగితాన్ని ఇచ్చి "జాతకం ప్రకారం నీకు మంచి [illegible]జులు ముందున్నాయి. దానికిముందు నువ్వు తెల[illegible]సుకోవాల్సింది చాలావుంది. మనం నివసిస్తున్నది భూ[illegible]మీద. మనచుట్టూ అనేక మనస్తత్వాలున్న మనుషుల[illegible]టారు. జాతకానికీ, జీవితానికి సంబంధం ఉంది. గ్రహా[illegible] వాటి కున్న స్థానాన్ని బట్టి, మంచిని, చెడునీ కలిగిస్తు[illegible]టాయి. మన చుట్టూ ఉన్న మనుషులు కూడా ఈ గ్ర[illegible]ల్లాంటి వారే. మనం గ్రహాలకి ఎలా అయితే పూజలూ, పునస్కారాలూ చేసి కొలుస్తామో, చుట్టూ ఉన్న వాళ్ళ[illegible] కూడా అలాగే ట్రీట్ చెయ్యాలి. అంటే ప్రతివాళ్ళనీ పూజ[illegible]చమనీ కాద[illegible], అలాగని తిట్టమనీ కాదు. మనకి సాధ[illegible]మైనంతలో ఎవరికీ ద్రోహం చెయ్యకుం[illegible], అధికారుల వద్ద మన్నన పొం[illegible]ుత్తూ, వారి కనుసన్నలలో మెలిగితే, ఎప్[illegible]కైనా ఫలితం దక్కకపోదు. చెడు గ్రహా[illegible]కు దూరంగా ఉంటూ, వీలయితే ప్రసన్నం చేసుకోవా[illegible]. గ్రహాల్లో మంచీ, చెడూ ఎలాగో మనుషుల్లో కూడా [illegible]ంతే" అంటూ ముగించారు.

కొద్దిరోజుల తర[illegible]త రాజు శాస్త్రిగారింటికి స్వీట్ ప్యాకెట్‌తో ప్రత్యక్షమయ[illegible]డు. అతని వదనం వెలిగిపోతోంది. శాస్త్రిగారికి నమస్క[illegible]ంచి ఆయన చేతిలో స్వీట్ ప్యాకెట్ పెట్టాడు రాజు. ఆఫీ[illegible]సులో సమస్యలన్నీ తీరిపోయాయని అతని సంతోషం చె[illegible]కనే చెబుతోంది.

పి.వి.ఎల్.చైతన్య (విశాఖపట్నం)

[illegible]తనిఖీ

అది ఒక గ[illegible]ర్నమెంటు ఆఫీసు. ప్రభుత్వం వారు ఆ ఊళ్ళో కొత్తగా ఏ[illegible]ర్పాటుచేసిన ఒక చిన్న బ్రాంచి ఆఫీసు అది. పదిమంది [illegible]వర్నమెంటు ఉద్యోగులు అందులో పనిచేస్తూ వుంటా[illegible]. ఒక ప్యూన్, ఒక టైపిస్ట్, ఆరుగుర్లు జూనియర్ గుమా[illegible]స్తాలు, ఇద్దరు సీనియర్ గుమాస్తాలు, వీళ్లందరకీ అధికా[illegible]గా ఒక ఆఫీసరు. దాదాపు అందరూ కొత్తగా జాయిన్ [illegible]యినవాళ్లే. ఆఫీసరుగారు కూడా కొత్తగా రిక్రూట్ [illegible]ము వచ్చినవాడు. డైరెక్ట్‌గా రిక్రూట్ అయి, సిన్సియర్[illegible] పనిచేసేవాడు. అతని పేరు కూడా సి.పి.రావు. అంటే సిన్సియర్‌గా పనిచేసే రావు అని అంటూ వుంటారు.

సమయం [illegible] గంటలు దాటింది. ఉద్యోగులందరూ ఒక్కొక్కరే [illegible]చ్చి ఎవరి సీట్లలో వారు కూర్చుని ఫైళ్లు తిరగేస్తున్నారు. ఆ[illegible]నరుగారు కూడా వచ్చి తన ఛాంబర్‌లో కూర్చున్నారు. ఆరోజు వచ్చిన పోస్టులోని ఉత్తరాల్ని ప్యూన్ ఆఫీసరుగా[illegible] టేబిల్‌మీద పెట్టాడు. ఆఫీసరుగారు వాటిని పరిశీలిస్తూ అందులోంచి ఒక ఉత్తరాన్ని తీసుకుని ఉద్యోగుల [illegible]రకు వచ్చాడు. ఆఫీసరు ఏం చెబుతాడోనని అందరూ [illegible]టెన్షన్‌గా వున్నారు.

"మైడియర్ [illegible]ఫ్రెండ్స్. ఇవాళ మనకి హెడ్డాఫీసు నుంచి ఒక ము[illegible]ఖ్యమైన ఉత్తరం వచ్చింది. ఈ బుధవారం- అనగా ఎ[illegible]ండి, హెడ్డాఫీసునుండి జనరల్ మేనేజర్ ఏ.వి.రావుగా[illegible] మన ఆఫీసు తనిఖీకి వస్తున్నారు. ఆయన ఆఫీసు[illegible]తా ఇన్‌స్పెక్షన్ చేస్తారుట. కాబట్టి ఆయన వచ్చేట[illegible]టికి మనం అందరం ఎవరి సీట్లల్లో వాళ్ళు సక్రమం[illegible] పనిచేస్తూ వుండాలి. ఆఫీసంతా నీటుగా సర్ది వుం[illegible]వాలి. జి.ఎమ్‌గారి నుండి ఎటువంటి బేడ్ రిమార్కు వ[illegible]రకు రాకూడదు. జాగ్రత్త" అని హెచ్చరించారు. స్టాఫంతా "అలాగే" అని తలలూపారు.